ChimataMusic.com

# సుప్రభాత సుందరి నీవు..

**చిత్రం: సాహసవంతుడు (1978)**

**పాడినవారు: S P బాలు,P సుశీల**

**గీతరచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

సుప్రభాత సుందరి నీవు..

ఉదయ రాగ మంజరి నేను..

కలుసుకున్న ప్రతి రోజు..

కలలు కన్న తొలి రోజు!!

సుప్రభాత సుందరి నీవు..

ఉదయ రాగ మంజరి నేను..

కలుసుకున్న ప్రతి రోజు..

కలలు కన్న తొలి రోజు..

కలలు కన్న తొలి రోజు!!

**చరణం 1:**

నా వెలుగులు నలుగే పెడితే..

నీ జిలుగులు నేనే చూడాలి..

నా నొగసులు సెగ పెడుతుంటే..

నీ మగసిరి నేనే చూడాలి!!

నా వెలుగులు నలుగే పెడితే..
నీ జిలుగులు నేనే చూడాలి..
నా సొగసులు సెగ పెడుతుంటే..
నీ మగసిరి నేనే చూడాలి!!

ఈ చూపుల రాపిడిలో..
ఆ సూర్యుడు ఉదయించాలి!!

సుప్రభాత సుందరి నీవు..
ఉదయ రాగ మంజరి నేను..
కలుసుకున్న ప్రతి రోజు..
కలలు కన్న తొలి రోజు!!

**చరణం 2:**

నా పెదవికి దాహం పుడుతుంటే..
నీ పెదవులు నేనే వెతకాలి..
నా వయసె వరదైపోతుంటే..
నీ వలపులు వంతెన వేయాలి!!

నా పెదవికి దాహం పుడుతుంటే..
నీ పెదవులు నేనే వెతకాలి..
నా వయసే వరదైపోతుంటే..
నీ వలపులు వంతెన వేయాలి!!

ఈ దిక్కుల కలయికలో..
ఆ చుక్కలు రవళించాలి!!

**సుప్రభాత సుందరి నీవు..**

**ఉదయ రాగ మంజరి నేను..**

**కలుసుకున్న ప్రతి రోజు..**

**కలలు కన్న తొలి రోజు!!**

**కలలు కన్న తొలి రోజు..**

**కలలు కన్న తొలి రోజు!!**